# 23. పెరుమిజహలాయి కురుంబనాయనారు

గురువు దేవుడే. సర్వము తానెయయిన వాడు. సర్వోపగతుండు. అందరిలో నీలో, నాలో తనలో వున్నవాడు, ఎప్పడును నినువిడిచి యుండనివాడు, మనల్ని పోషిం చువాడు. దేవుడు, మనకు గురువురూపంలో ప్రత్యక్షమవుతాడు. గురువును నమ్మి సేవిం చిన వానికి అష్టసిద్ధులు కరతలామలకము లవుతాయి. పెరుమిజహలాయి కురుంబ నాయనారు గురుభక్తిలో అందరిని మించిపోయాడు. ఆయనకు శివునిమీద, శివభక్తుల యెడ, అపార భక్తితత్పరత వుంది. సుందరమూర్తి నాయనారు గూర్చి విన్నాడు. మనసులో ఆయనే తన గురువు అని నిశ్చయించుకొన్నాడు. ఆయనే తన శరణాగతి మనస్సులో, ఆలోచనలలో, మాటలలో , చేతలలో అంతటా ఆయనకు సుందరారే. గురుకృపచే అన్ని సిద్ధులు ఆయనకు లభ్యమయాయి. అయినా శివభక్తిలో, గురుభక్తిలో లీనమై పోయేవాడు.

ఈలోగా సుందరారు తిరువంచైకలము వచ్చాడు. ఇచ్చటినుండే ఆయన శివసన్ని ధికి చేరుకున్నాడు. కుటుంబనాయనారు యోగదృష్టిలో ఇది జరుగబోతుందని గమనిం చాడు. గురువు వెళ్లిపోయిన పిదప ఈ ప్రపంచంలో తానుండ దలచుకోలేదు. అందు కని శివయోగ ప్రక్రియలో నాయనారు తన దేహమును వీడి, సుందరారు నిష్క్రమణకు ఒక రోజు ముందరే తను శివసాన్నిధ్యము చేరుకున్నాడు.